RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 306 పేజీలు - 08 ఆదివారం 28 సెప్టెంబర్ 2025

## స్థానిక ఎన్నికలపై ఇసి కసరత్తు

### వివిధ అధికారులతో కమిషనర్ భేటీ



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్27: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ- అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

### 36 మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం

ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



2లో



## 16న ప్రధాని మోడీ రాక - కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ

తొలి అక్షరం/అమరావతి, సెప్టెంబర్ 27:- ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

## హైదరాబాద్ వరద బాధితులకు అండ

### జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం



2లో

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ



పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక

గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద

మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్27: భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి మిగతా2లో...

## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్

హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా సివి ఆనంద్

ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం



2లో

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

### ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్27: ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై జివో

### - హైకోర్టులో విచారణ



2లో



2లో

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి

ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్

టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

## కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

### వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు

### పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత

### మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్27: సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు- పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. మిగతా2లో...

## సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

### ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు

### యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు

### వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు

### స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు

### మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్





తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 27:

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు.

మిగతా2లో...

# హైదరాబాద్ వరద బాధితులకు అండ

**● జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ- సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు- పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

(మొదటి పేజీ తరువాయి)

అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు.చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# బిసి రిజర్వేషన్లపై జివో..హైకోర్టులో విచారణ

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు- చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు- చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు- చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు- చోరీని అరికట్టాలని కోరారు. ఓటు- చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

**తొలి అక్షరం/చెన్నై, సెప్టెంబర్ 27:-** తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 36 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు-చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

(మొదటి పేజీ తరువాయి)

10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ూత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు .ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# బతుకమ్మ సంబరాలు ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి

**● ధర్మసామాజ్ పార్టీ కార్యదర్శి కండే రవి**



**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 27:** గణపురం మండల కేంద్రంలో ఉన్న బతుకమ్మ స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. పరిసరాలు అంత బురద వుంది అట్టి స్థలము లో కాంకేరా చూర పోయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. బతుకమ్మ సంబరాలు ఒక్క గణపురం మండలంలోనే జరగవు నియోజకవర్గం మొత్తం బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు కనుక నియోజకవర్గంలో బురదమయంగా ఉండే ప్రతి గ్రామం లో బతుకమ్మ స్థలం లో ఎమ్మెల్యే నిధుల నుండి బురద లేకుండా కాంకారా చూరా పోయించాలని ధర్మ సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నారు. బతకమ్మ సంబరాలకు సంబంధించి ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ గవర్నమెంట్ కేటాయించలేదు. పంచాయతీ కార్యదర్శుల నెత్తి మీద పెట్టి వదిలేశారులి ఘనంగా సంబరాలు జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే దాని అర్థం ఏంటి డి.ఎం.ఎఫ్.టి నుండి నిధులు కేటాయిస్తే బాగుండేది కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేదు కనుకనే సరైన కల్లాలు లేక యాసంగిలో రైతుల వడ్లు తడిసినవి. బుర్ర కాయల గూడెం శివారులో మామిళ్ల గడ్డ ఆయకట్టు రోడ్డు లేక రైతులంత బురదలో నడిచే పరిస్థితి దాపురించింది. ప్రతి గ్రామం లో సరైన బతుకమ్మ స్థలాలు లేవు కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామ పంచాయతీలో బురదగా ఉండే ప్రదేశంలో కంకేరా చూరా పోయించి బురద లేకుండా చేయాలని బతుకమ్మ ఆడుకునే వారందరికీ ఆనందాన్ని పంచాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి డిమాండ్ చేశారు

# ప్రగతి నగర్ స్మశానవాటికలో చెత్త తొలగింపు... బిఆర్ఎస్ కృషికే ఘనత



**తొలి అక్షరం/బాచుపల్లి సెప్టెంబర్ 27:** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ ఆదేశాలపై మున్సిపల్ అధికారులు వేగంగా స్పందించారు ఈ నెల 25న జరిగిన సమీక్షా సమావేశంలో ప్రగతి నగర్ స్మశానవాటిక వద్ద పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు ఈరోజు ఉదయం పెద్దఎత్తున పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి, స్మశానవాటిక వద్ద పేరుకుపోయిన మొత్తం చెత్తను తొలగించారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం బి ఆర్ ఎస్ పార్టీ కృషికే సాధ్యమైందని ప్రజలు అభినందించారు. మున్సిపల్ అధికారుల ప్రయత్నానికి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**వెలిజర్ల ఎంపీపీ పాఠశాలలో బోర్ ఫిట్టింగ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల ప్రాథమిక పాఠశాలలో గత కొంతకాలంగా నీటి సమస్య తీవ్రంగా ఎదురైంది. తాగునీటి కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామస్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన మాట నిలబెట్టుకున్నారు. తక్షణమే బోర్వెల్ త్రవ్వించి, మోటార్ పంప్ సెట్ అమర్చేలా చర్యలు తీసుకోవడంతో పాఠశాలలో నీటి కొరత పూర్తిగా తీరిపోయింది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను తీర్చడంలో కమిట్మెంట్ ఉన్న నేతగా నవీన్ రెడ్డి పేరు గాంచారని పలువురు ప్రశంసించారు. ఒకసారి మాట ఇచ్చాడు అంటే ఎంతటి ఒడిదొడుకులు, సవాళ్లు ఎదురైనా ఆచరణలో చూపించే నేతని స్థానికులు అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే కాకుండా, గ్రామాభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటికి పరిష్కారం చూపే ప్రజానాయకుడిగా నవీన్ రెడ్డి నిలుస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు.

# దంచి కొట్టిన వాన... పొంగిపొర్లుతున్న వాగులు

**పలు గ్రామాలకు రాకపోకలు బంద్**

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్న గ్రామస్తులు**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి**





**తొలి అక్షరం/నందిగామ, సెప్టెంబర్ 27:** గత కొన్ని రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. వర్షాకాలం వచ్చిదంటే గుండెలో గుబులు పుడుతుంది. గతంలో వాగు దాటే ప్రయత్నం చేసినా వారు వరద ఉధృతికి నీటిలో కొట్టుకు పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డి గూడ నర్సప్పగూడ గ్రామానికి మధ్యలో ఉన్న వాగుపై నుండి నిత్యం వందల మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వర్షం పడిందంటే వాగు దాటడం గండమే. ఒకవేళ ప్రయాణం కొనసాగించాలన్న సుమారు 10 కిలోమీటర్ల మేర ఎక్కువ అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాము. నర్సప్పగూడ గ్రామానికి ఎటు చూసినా మూడు వాగులు ఉన్నవి. వర్షకలం వచ్చిందంటే మూడు వాగులు ఉధృతంగా ప్రవహిస్తాయి. గ్రామస్థులు వాగు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. ప్రభుత్వాలు మారిన ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. గత ప్రభుత్వాలు తు తు మంత్రంగా రోడ్డు వేసినా కొన్ని రోజులకే పాడైపోవడంతో ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతం. ప్రభుత్వం మార్పు తో నైనా రోడ్డు బాగుపడుతుందని ఆశించారు. కానీ ఎన్నికల ముందు ఇచ్చిన డబల్ రోడ్డు హామీ నెరవేరుతుందా..? అని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి తక్షణమే వాగుపై బ్రిడ్జి మంజూరు చేసి డబుల్ రోడ్డు ప్రక్రియ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి కోరారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీకి జయంతి వేడుకలు




**తొలి అక్షరం:యాదాద్రి వలిగొండ, సెప్టెంబర్, 27:** కొండా లక్ష్మణ్.. స్వాతంత్రోద్యమం, నిజాం రాచరికానికి వ్యతిరేకంగా సాయిధ పోరాటం చేసిన యోధుడు: గంజి వెంకటేశ్వర్లుమండల కేంద్రంలో శ్యాంసుందర్ వస్త్రాలయం ముందు శనివారం డాక్టర్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌరవాధ్యక్షులు సాయిని యాదగిరి, అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు దొంత శ్యాంసుందర్, కోశాధికారి నామాల జగన్మోహన్, డైరెక్టర్ పెండెం విగ్నేష్ కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొట్టమొదటిసారి మంత్రి పదవిని త్యాగం చేసిన మహానేత డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని భారత స్వాతంత్రోద్యమం, నిజాం రాచరికనికి వ్యతిరేకంగా జరిగిన సాయిధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఇలా మూడు ఉద్యమాలో క్రియాశీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటుకు బీజం వేసి చేనేత కార్మికుల అభ్యున్నతికి, పద్మశాలీల ఐక్యతకు పాటుపడి మహోన్నతవ్యక్తి, ఆయనరాజకీయంగా ముఖ్యమంత్రి పదవి తృటిలో చేజారిన, గవర్నర్ పదవి ఇస్తామన్న సున్నితంగా తిరస్కరించిన నికార్సైన ప్రజా నాయకుడు డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆయన ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తూ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కుల పెద్దలు గంజి నారాయణ, బడుగు సత్యనారాయణ, ఐటి పాముల కుమార్, జెల్లా నందయ్య, ఐటిపాముల ప్రభాకర్ గంజి బాలనరసింహ, రాపోలు శ్రీనివాస్, మిరియాల వెంకటేశం, రాపోలు సుధాకర్ గుంటి రవీందర్, తాటి రాములు జిల్లా నరహరి, గర్దాస్ మనోహర్ ,మేన గణేష్ ,పాపనీ రాజు, పారుపల్లి నరసింహ, మిరియాల శేఖర్, రచ్చ దశరథ, గంజి ధనంజయ కూరపాటి నవీన్ పాల్గొన్నారు..

# దసరాకు 100 కొట్టు మేకను పట్టు చిన్ననాగారం యువత కొత్త ఐడియా

**సోషల్ మీడియాలో హల్చల్ చేసిన దసరా లక్కీడ్రా**

**రేపు ముత్యాలమ్మ దేవస్థానం వద్ద విజేతలకు బహుమతుల ప్రదానం**

**రేపు ఉదయం 7 గంటలకు లక్కీడ్రా**




**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 27:** చిన్ననాగారం గ్రామంలో దసరా సంబరాలకు ముందుగా ప్రత్యేక వినూత్న కార్యక్రమం జరిగింది. "దసరాకు 100 కొట్టు మేకను పట్టు" పేరుతో చిన్ననాగారం గ్రామంలోని యువకులు లక్కీ డ్రా సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ డ్రాలో 250 మంది సభ్యులు పాల్గొని ఉత్సాహాన్ని చూపించారు. ఈ కార్యక్రమం ప్రచారం చుట్టుపక్కల కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూర్, దంతాలపల్లి మండలాల్లోని వాట్సాప్ గ్రూపుల్లో విస్తరించి, గత ఐదు రోజులుగా సోషల్ మీడియాలో హల్చల్ సృష్టించింది. రేపు ఉదయం 7 గంటలకు ముత్యాలమ్మ దేవస్థానం వద్ద డ్రా కూపన్లు ఓపెన్ చేసి విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. సభ్యులు తప్పనిసరిగా తమ కూపన్‌తో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# చించోడు ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేసిన డాక్టర్ స్రవంతి

**బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** శుక్రవారం నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ స్పెషల్ లిస్ట్ హెల్త్ క్యాంప్ నిర్వహించిన తర్వాత మధ్యాహ్నము డాక్టర్ స్రవంతి ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలకు షాద్ నగర్ డివిజన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు మరియు ఆశలు అందరూ కలసి బతుకమ్మ సంబరాలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ను హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ఆర్గనైజ్ చేశారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక అప్పుల బారినపడి గుండెపోటుతో మరణం

**● సోమిరెడ్డి కుటుంబం ఆవేదన ● 54 లక్షల బెనిఫిట్స్ అందని కుటుంబం ● ప్రభుత్వ నిర్లక్ష్యమే మా తండ్రి ప్రాణం తీసింది - కుమారుడు కన్నీటి ఆవేదన ● శ్రీనివాసరెడ్డి తెలంగాణ భవన్‌లో పేపర్ కటింగ్ చూపిస్తూ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు ● ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ వెంటనే బెనిఫిట్స్ విడుదల చేయాలి**



**తొలి అక్షరం/నెల్లికుదుర్ సెప్టెంబర్ 27:** నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొండేటి సోమిరెడ్డికు పదవీ విరమణ చేసి సంవత్సరం గడిచినా, ఆయనకు రావలసిన ?54 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటివరకు ప్రభుత్వం విడుదల చేయలేదు. రిటైర్మెంట్ సొమ్ము రాకపోవడం, అప్పుల భారం మోస్తూ తీవ్ర మనోవేదనకు గురైన సోమిరెడ్డి 2025 జూన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించినా, ఇప్పటికీ కుటుంబానికి డబ్బులు అందకపోవడం మరింత బాధాకరమైందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి చికిత్స కోసం చేసిన అప్పులు, రోజురోజుకు పెరుగుతున్న వడ్డీతో కుటుంబం తీవ్ర ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటోంది. "ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మా తండ్రి చనిపోయారు. ఇప్పటికీ రిటైర్మెంట్ సొమ్ము రాక అప్పులు తీర్చలేకపోతున్నాం" అని కుమారుడు కన్నీళ్లతో చెప్పారు. ఈ పరిణామంపై శ్రీనివాసరెడ్డి తెలంగాణ భవన్‌లో పేపర్ కటింగ్ చూపిస్తూ, ప్రభుత్వాన్ని ఎండగట్టారు. "ఇలాంటి నిర్లక్ష్యం మానవత్వానికి విరుద్ధం. కుటుంబానికి తక్షణమే బెనిఫిట్స్ అందించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా ఏకగ్రీవంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి, కుటుంబానికి రావాల్సిన సొమ్ము వెంటనే విడుదల చేయాలని కోరాయి



# దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గండ్ర

**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 27:** గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నాయకులు దుర్గా మాత భక్తుల తో ప్రత్యేక పూజలు చేశారు పూజ అనంతరం పూజారి ఎమ్మెల్యే కు అమ్మవారి ఆశీర్వచనలు తీర్థ ప్రసాదాలు అందించారు.

# బాధ్యతాయుతంగా మెలగండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కొత్తూరు సిఐ నర్సయ్య**



**తొలి అక్షరం/కొత్తూరు, సెప్టెంబర్ 27:** పోలీసు శాఖలో విధి నిర్వహణ పట్ల బాధ్యతగా మెలగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. కొత్తూరు సీఐ నర్సయ్య నూతనంగా బాధ్యతలు కొత్తూరు పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా చేపట్టడంతో మర్యాదపూర్వకంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కు పూల బొకే అందజేశారు. ఎమ్మెల్యే శంకర్ సూచిస్తూ పారిశ్రామిక వాడ ప్రాంతంగా ప్రధానంగా శాంతిభద్రతల విషయంలో రక్షణ కవచంగా ఉండాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో రిజర్వేషన్లు ఖరారు

**రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 27:** రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక ఎన్నికల వార్డ్ సభ్యుల మహిళా రిజర్వేషన్ ప్రక్రియ అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు మరియు విలేఖరుల సమక్షంలో నిర్వహించిన ఎంపీడీఓ ఏ .రాములు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీవో, ఏపీవో, సీనియర్ అసిస్టెంట్ తదితరులు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

**పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పరసన్ బండ్రు శోభారాణీ**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు నియోజకవర్గంలో ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టాటా టెక్నాలజీ వారి సౌజన్యంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం మరియు పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ,రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. జెసి భాస్కర్ రావు , ప్రిన్సిపల్ హరికృష్ణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పద్మ వెంకటస్వామి,ఉపేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 27:** తాసిల్దార్ రామన్నపేట కార్యాలయంలో, ఘనంగా బతుకమ్మ వేడుక జరపడవైనది. తాసిల్దార్ లాల్ బహదూర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు గొప్ప వరం అని ప్రకృతి పండగ అని నేడు బతుకమ్మ పండుగ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం అది తెలంగాణ ఆడపడుచుల గొప్పతనం అని తెలిపినారుమండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ శైలజఎం ఆర్ ఐ లు శోభ రాజేశ్వర్సీనియర్ అసిస్టెంట్ గాలన్నవివిధ గ్రామాల జిపిఓ లు ఆడపడుచులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు సిబ్బంది, గ్రామ పాలన అధికారులు పుర ప్రముఖులు అందరు హాజరైనారు

## చిల్లాపురం సెక్టర్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం, బతుకమ్మ సంబరాలు

### - హాజరైన సూపర్వైజర్ ఆర్ వాణి




**తొలి అక్షరం/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 27:** మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని చిల్లాపురం సెక్టర్ లో పోషణ మాసం కార్యక్రమం సిడిపిఓ రేఖల మమత ఆదేశానుసారం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిల్లాపురం సెక్టర్లో పోషణ మాసం, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో రంగురంగుల పూలతో టీచర్లు బతుకమ్మను పెడుతారు. సందడి వాతావరణం గా ఎంతో ఆహ్లాదకరంగా బతుకమ్మ ఆటపాటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆర్ వాణి, చిల్లాపురం సెక్టర్ పరిధిలో టీచర్స్ అందరూ పాల్గొన్నారు

## మూడు తరాల ఉద్యమ శిఖరం కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** మూడు తరాల ఉద్యమ శిఖరం, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు శనివారం రోజు ఆలేరు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్య అతిధిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనాకై చేసిన సేవలను స్మరించుకుని ఆయన జీవితం బావి తరాలకు స్ఫూర్తి అని అన్నారు.పట్టణ పద్మశాలి కులబంధువులు పెద్దఎత్తున పాల్గొని బాపూజీ మాకు స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు.

## జట్ట కిరణ్ దివ్యల పెళ్లికి హాజరైన బిజెపి బిఆర్ఎస్ మండల నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల నాయకులు జట్ట కిరణ్ దివ్యల పెళ్లికి హాజరైన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, బీజేవైఎం యువమోర్చా జిల్లా నాయకులు మజ్జిగ నరేష్లు పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం: వరిపల్లి అనిల్ కుమార్

- విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ హామీ విస్మరణ
- స్థానిక సంస్థలకే పరిమితి - రాజకీయ అవకాశాలు తగ్గింపు



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 27:** తెలంగాణలో బీసీ వర్గాలను మోసం చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థలకే పరిమితం చేయడం అన్యాయం అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు రాజకీయాలు, విద్యా, ఉద్యోగాలు, శాసన సభ, శాసన మండలిలో 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడు గ్రామ పంచాయతీలు, మండలాలు, జడ్పీ లాంటి స్థానిక సంస్థల్లో మాత్రమే పరిమితి పెట్టడం వలన బీసీల రాజకీయ అవకాశాలు తగ్గిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు."ఇది నిజమైన రిజర్వేషన్ పెంపు కాదు, బీసీలను వెనక్కి నెట్టే కుట్ర" అని అనిల్ కుమార్ పేర్కొన్నారు. బీసీలకు నిజంగా న్యాయం చేయాలంటే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం విద్యలో, ఉద్యోగాలలో, శాసనసభ, శాసన మండలిలో 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిన ప్రభుత్వంగా నిలుస్తుందని హెచ్చరించారు. బీసీ ప్రజలు కేవలం పంచాయతీ పదవులు మాత్రమే కాకుండా, విద్య, ఉద్యోగాలు, శాసనసభలో సరైన ప్రాతినిధ్యం కోరుకుంటున్నారని వరిపల్లి అనిల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 27:** స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి కార్యక్రమాన్ని రామన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో జరపడం జరిగిందిఅనంతరం రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తన చివరి శ్వాస వరకు తెలంగాణ ఏర్పాటు కొరకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ కోసంమంత్రి పదవి కి రాజీనామా చేసిన మొట్టమొదటి వ్యక్తి అని1969 నుంచి 90 ఏళ్ల వృద్ధాప్యం వరకు గల్లీ నుంచి ఢిల్లీ దాకా తన ప్రాణాన్ని లెక్కచేయకుండా 90 ఏళ్ల వయసులో కూడా తెలంగాణ కోసం ఢిల్లీలో చలిని సైతం లెక్కచేయకుండా దీక్ష చేసిన గొప్ప వ్యక్తి తెలంగాణ అంటే విద్యార్థులను తరిమి కొడుతున్న రోజుల్లో ఆనాటి పరిస్థితులను చూసి తన యొక్క మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ వాదాన్ని ఢిల్లీ వరకు తీసుకుపోయిన గొప్ప వ్యక్తి అని తెలిపినారుఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శైలజ ఎం ఆర్ ఐ శోభ రాజేశ్వర్ సీనియర్ అసిస్టెంట్ గాలన్న కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు(ఎం)మండల ఎంపిటిసి స్థానాలు,సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** ఆత్మకూరు(ఎం) మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు: ఖప్రాయిపల్లి ఎస్సీ మహిళ, ఆత్మకూరు బిసి జనరల్,పల్లెర్ల బిసి మహిళ,కూరెళ్ళ జనరల్, పారుపల్లి జనరల్,రహీంఖాన్ పేట జనరల్ మహిళ,సింగారం జనరల్ మహిళ.మండలంలోని గ్రామ పంచాయతీల వారిగా సర్పంచ్ల రిజర్వేషన్లు వివరాలు: ఖప్రాయిపల్లి ఎస్సీ జనరల్, కూరెళ్ళ ఎస్సీ మహిళ, రాయిపల్లి ఎస్సీ జనరల్, తుక్కపురం ఎస్సీ మహిళ, ఆత్మకూరు బిసి జనరల్, మొరిపిరాల బిసి మహిళ,పల్లెర్ల బిసి మహిళ,పారుపల్లి బిసి మహిళ,పోతిరెడ్డిపల్లి బిసి జనరల్,పుల్లాయిగూడెం బిసి జనరల్,రాఘవాపురం బిసి జనరల్, సింగారం బిసి మహిళ,టీ రేపాక బిసి జనరల్,తిమ్మాపురం బిసి మహిళ,కొటికల్ జనరల్ మహిళ,లింగరాజుపల్లి జనరల్, మోదుగుంట జనరల్, మోదుబావిగూడెం జనరల్, పల్లెపాడు జనరల్ మహిళ, రహీంఖాన్ పేట జనరల్ మహిళ, సారగండ్లగూడెం జనరల్, సర్వేపల్లి జనరల్ మహిళ, ఉప్పలపాడు జనరల్...

## పద్మశాలి సంఘం భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీ బిడ్డల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.మాజీ మంత్రిగా చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు . బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్,ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య,ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,మల్లయ్య, వెంకటేశం,భిక్షపతి,పురుషోత్తం, యాదగిరి,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన బీసీ లీడర్ మంగ శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సంఘం నాయకులు మంగ శ్రీనివాస్.వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వచనాలు అందుకోవడం సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు .

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంశనివారం రోజున ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్లో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్-భువనగిరి,రాయల్ డయాగ్నోస్టిక్స్,బయోమేల్, గ్యాప్మెడ్,బోర్న్ వే వారి సహకారంతో శనివారం రోజు మెగా ఉచిత సాధారణ మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య,బండారీ సత్యనారాయణ, మురారీశెట్టి మల్లేశంలు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి గ్రామీణ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రజలు నిత్యజీవితంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నప్పటికీ అందరికీ సకాలంలో వైద్య సేవలు అందడం కష్టసాధ్యమవుతోంది. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. వైద్య సేవలను సమాజానికి చేరువ చేస్తున్న సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్తో పాటు సహకరిస్తున్న సంస్థలకు అభినందనలు తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు,రక్తపరీక్షలు నిర్వహించగా,అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ముఖ్యంగా దంత వైద్య విభాగంలో అనేక రోగులు లబ్ధి పొందారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సాయికిరణ్,డా. సుధీర్ రెడ్డి,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్, బయోమెల్ ఎం.డి సిద్ధులు, హాస్పిటల్ సిబ్బంది గంధమల్ల మధు,నరేష్,శిరీష,సౌమ్య,శృతి, గాయత్రి,రాజేష్ తదితరులు పాల్గొని సేవలందించారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందడం విశేషం. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించి, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్,మొలుగూరి సత్యనారాయణ,యాస గోవర్ధన్ రెడ్డి,పంజాల కాశీనాథ్,మజ్జిగ వెంకన్న,కోరే అశోక్,లోడి రవి,మజ్జిగ శ్రీశైలం,పంజాల మధు,యాస శ్రీకాంత్,మరాఠీ శ్రీశైలం,లోడి నిఖిల్,మల్గ క్రాంతి, కోరే మహేష్,పంజాల రాజు, పంజాల వివేకానంద,లోడి మహేష్,నాతి వినయ్,కోరే హరీష్,లోడి మణికంఠ,ఎండీ యూనుస్,చేపూరు సోమేశ్వర్ సాయి,లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ నాగేష్ తండ్రి మచ్చ వెంకటయ్య ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఇటీవల పోకల మల్లమ్మ అనారోగ్య కారణంగా మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,గ్రామ సెక్రెటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య,సీనియర్ నాయకులు ఆలంశెట్టి పరశురాములు,లక్కర్సు సత్యనారాయణ,ఆకుల వెంకయ్య,మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశు రాములు,బిఆర్ఎస్వీ మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,ముత్తినేని కుమార్,గజ్జెల్లి యాదగిరి,కాలే సురేష్,బోడపట్ల నరేందర్ రెడ్డి,సుబ్బూరు శీను,బిస్ రాములు,పంజాల రవి,గజ్జెల్లి నరసయ్య,గజ్జెల్లి ఎల్లయ్య,గజ్జెల్లి స్వామి,ముత్తినేని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం బీసీ డిక్లరేషన్ అమలు చేసినందుకు కృతజ్ఞతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన బీసీ 42% డిక్లరేషన్ అమలు చేసి జీఓ పెట్టిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ మరియు రాబోయే రోజుల్లో ప్రతి ఒక యువత ఆలోచనలో మార్పు వచ్చి మీరు మీ వాటాలో భాగస్వామ్యం కావాలని చెపుతున్నాం. అట్లనే ప్రతి జిల్లా మండల గ్రామ వ్యాప్తంగా రిజర్వేషన్లు కూడా ప్రకటించారు.అధికారికంగా ప్రకటిస్తారు.మన కోసం మన హక్కుల కోసం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి అవకాశాలు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజల మౌలికమైన వసతులు సరైన దారిలో నడవాలంటే సరైన సమయం ఇచ్చి సమాజ అవగహన ఉండి చదివిన యువత ముందు ఉండాలి,మీరు రాకపోతే ముందుకు వచ్చే వాళ్ళు ఎవ్వరో మీరే ఆలోచించుకోండి,నా ప్రియమైన యువ స్నేహితులారా మీరు ఉద్యోగాలు వెయ్యడం లేదు అని బాధ పడుతున్నారా అయితే రాజకీయ ఉద్యోగాలు వస్తున్నాయి మేలుకుండి గ్రామ వ్యవస్థలో ప్రతి ఒక్కరు తమ విధులను ఎట్లా నిర్వహిస్తున్నారు, ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో మీరు గమనించాలి.సరైన నాయకుడు ఉంటే మన యొక్క సమాజం ఏ ఒక్కరికీ కాకుండా ప్రతి ఒక్కరికీ అన్యాయం జరుగకుండా ప్రభుత్వాలూ పెట్టిన స్కీమ్స్ లను ఎంత బాగా ఉపయోగించి అందరికి ఇచ్చే విధంగా యెట్లా చెయ్యాలో సమాజం గురించి ఆలోచించే పరిజ్ఞానం కల వాళ్ళకే ఉంటుంది.కాబట్టి మీరు సరైన ఆలోచన చేసి మీరు మీ రాజకీయ ఉద్యోగంలోకి రండి మంచి చేయండి మీరే గనక రాకపోతే ఎంతటి మూర్ఖులు చేతిలో పాలన ఉంటుంధో మీకు వ్యక్తీ గత నష్టాలను చూసినప్పుడు మాత్రమే తెలుస్తుంది. అప్పటి దాకా మీరు నిద్రలోనే మాకేం సంబంధం లేదు అన్నట్టుగా జీవిస్తారు. సరైన అవగహన ఉన్న మీ అమ్మ నాన్నలను అడగండి ఏం జరుగుతుంది యెట్లా సమాజం నాశనము అవుతుందో చెపుతారు. నువ్వు ఒక్కడివి బాగుంటే చాలనుకుంటే నీ చుట్టూ ఖరదనే ఉంటది. అప్పుడు నువ్వు ఎక్కడ నీళ్ళు తీసుకుంటావు నా స్నేహితుడా అంటున్న ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్.

# పల్లెర్లలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరియు చేనేత సహకార సంఘంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు . ఆయన జీవితం మొత్తం ఉద్యమాలు , పోరాటాలతోనే గడిచిపోయిందని శాసన సభ్యులుగా , మాజీ మంత్రిగా , డిప్యూటీ స్పీకర్ గా ప్రజలకు వారి సేవలను అందించారు . ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర కీలకమని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల మచ్చేందర్ , గ్రామ పంచాయతీ కారోబార్ నోముల స్వామి గౌడ్ , చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత సంఘం ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , రాపోలు స్వామి , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , పొడుగు వెంకటేష్ , ఏలూరి వెంకటేష్ , గుర్రం మల్లేష్ , గుర్రం సురేష్ , గుర్రం నవీన్ , పొడుగు సత్యనారాయణ , గ్రామ ప్రజలు , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**తొలి అక్షరం/ములుగు సెప్టెంబర్ 27:** కలెక్టరేట్ ఆవరణం లో శనివారం బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అవుదాం.!

**తెలంగాణ యంత్రాంగాన్ని నడిపించే బాధ్యత మీపైనే ఉంది.!**


**గ్రూప్- 1 ఉద్యోగ నియామక పత్రాల పంపిణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పిలుపు.!**






**తొలి అక్షరం/రంగారెడ్డి, సెప్టెంబర్ 27:** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం గ్రూప్- 1 ఉద్యోగాలు సాధించిన మీపై ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్- 1 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గ్రూప్- 1 ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ,,, ఇక నుంచి తెలంగాణ యంత్రాంగాన్ని నడిపించే బాధ్యత మీపై ఉందని, మనమంతా కలిసి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి మీ భవిష్యత్తు కోసం పరీక్ష లు నిర్వహించామన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణలో ఎన్నో పోరాటం జరిగాయని, తెలంగాణ గడ్డకు ఒక చరిత్ర పౌరుషం ఉందన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం పరీక్షలు నిర్వహించలేదంటే ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందో గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ జుపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, సిఎస్ రామకృష్ణా రావు, సమాచార కమిషనర్ ప్రియాంక, సంబంధిత అధికారులు, అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ఘనంగా, డప్పు చప్పుళ్ల ,కోలాటాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశం చేసి, ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి , పాలు పొంగించారు. ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలతో పాటు యటాను కూడా బీర్ల అయిలయ్య ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసానీ సిద్దయ్య గౌడ్, తాజామాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, నాయకులు నాగం లక్ష్మారెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, కట్టేకోల హనుమంత్ గౌడ్, పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ లింగయ్య, తదితర నాయకులు, గృహస్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎంపిపి జడ్పీటీసీల రిజర్వేషన్ల స్థానాలు ప్రకటించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపిపి, జడ్పిటిసి రిజర్వేషన్ల లిస్ట్ ప్రకటించిన కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. అడ్డగుడూరు ఎంపిపి - బిసి జడ్పిటిసి - బిసి (జనరల్), ఆలేరు ఎంపిపి -బిసి (మహిళ) జడ్పిటిసి - బిసి (మహిళ), ఆత్మకూరు (ఎం)ఎంపిపి - బిసి (జనరల్) జడ్పిటిసి - బిసి(మహిళ), భూదాన్ పోచంపల్లి ఎంపిపి -బిసి (మహిళ)జడ్పిటిసి - బిసి (జనరల్), భువనగిరి ఎంపిపి - జనరల్. జడ్పిటిసి - జనరల్ (మహిళ), బీబీనగర్ ఎంపిపి - జనరల్. (మహిళ)జడ్పిటిసి - జనరల్ , బొమ్మలరామరం ఎంపిపి - ఎస్ టి, జడ్పిటిసి - ఎస్ టి, చౌటుప్పల్ ఎంపిపి - బిసి (మహిళ)జడ్పిటిసి - బిసి (మహిళ), గుండాల ఎంపిపి -బిసి (జనరల్)జడ్పిటిసి - బిసి (జనరల్), మోటాకొండూరు ఎంపిపి -బిసి (జనరల్)జడ్పిటిసి- జనరల్ (మహిళ), మోత్కూర్ ఎంపిపి - ఎస్ సి. జడ్పిటిసి - ఎస్ సి (జనరల్), నారాయణపూర్ ఎంపిపి - జనరల్. జడ్పిటిసి - జనరల్, రాజపేట్ ఎంపిపి - ఎస్ సి (మహిళ)జడ్పిటిసి - ఎస్ సి (మహిళ), రామన్నపేట ఎంపిపి - ఎస్ సి. జడ్పిటిసి-ఎస్ సి, తుర్కపల్లి ఎంపిపి - జనరల్ జడ్పిటిసి - జనరల్ (మహిళ), వలిగొండ ఎంపిపి -జనరల్ (మహిళ)జడ్పిటిసి - బిసి (జనరల్), యాదగిరిగుట్ట ఎంపిపి - జనరల్. (మహిళ)జడ్పిటిసి - జనరల్, ఎంపీపీలు జనరల్ -6, బిసి- 7, ఎస్ సి -3, ఎస్ టి - 1. జడ్పిటిసిలు బిసి -7, ఎస్ సి - 3, ఎస్ టి - 1జనరల్ - 6 .

# తెల్లవారుజామున కొత్తూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**భారీ ట్రక్కును వెనుక నుంచి ఢీ కొట్టిన కారు ప్రమాదంలో యువకుడు దుర్మరణం**


**లారీ డ్రైవర్ అజాగ్రత్తతో అకస్మాత్తుగా బ్రేకు వేయడంతో అదుపు కాని కారు**

**కారులో ప్రయాణిస్తున్న యువకుల్లో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**

**దుర్మరణం చెందిన యువకుడు షాద్ నగర్ పట్టణానికి చెందిన అభిషేక్ కుమార్ గా గుర్తింపు**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కొత్తూరు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బాధితుల కథనం శనివారం తెల్లవారుజామున 2:30 నిమిషాలకు హైదరాబాద్ నుండి TS 07 GB 7664 అనే కారులో తిరిగి వస్తుండగా కొత్తూరు ఐటీసీ సమీపంలో వీరి కారు ముందు వెళుతున్న HR 38AC 8122 భారీ ట్రక్ ఎలాంటి ఇండికేటర్ వేయకుండా డ్రైవర్ అజాగ్రత్తగా ట్రక్కు నడుపుతూ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వీరి కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టి అందులో విరుక్కుపోయిందని ఈ ప్రమాదంలో ముందు కూర్చున్న ఇద్దరు యువకుల్లో అభిషేక్ కుమార్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన 108 అంబులెన్స్ లో షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ప్రమాదంలో భాగా గాయపడిన యువకుడు తెల్లవారుజామున మూడు 3:30 నిమిషాలకు దుర్మరణం చెందినట్లు వారి బంధువులు తెలియజేశారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం తెలుసుకున్న కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మృతదేహానికి పూలమాల వేసి నివాళులు

**మహబూబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు**



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 27:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం, పురుషోత్తమయా గూడెం గ్రామానికి చెందిన.. రాజిల్క భాగ్యలక్ష్మి అనే వ్యక్తి చెందారు విషయం తెలుసుకున్న మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వెంటనే వారి స్వగృహానికి వచ్చి పార్థివ దేహాన్ని సందర్శించి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రామడుగు అచ్యుత్ రావు శ్రీనివాస్, కళాధర్, శ్యామ్, ఉమేష్, నరేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# డిజిపిగా నియామకం అయిన శివధర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ బి వెంకటేశ్వర్లు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** అక్టోబరు 1న తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా బి.శివధర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ బి వెంకటేశ్వర్లు.


# ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది.

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్లక్ష్యం సుపరిండెంట్ కార్యాలయం ముందు, ఆసుపత్రి లోపల కుక్కలు, పందులు స్వైర విహారం. కుక్కలు నేరుగా ల్యాబ్ లోకి వెళ్తున్న పట్టించుకోని సిబ్బంది. ఆసుపత్రికి వస్తున్న పేషెంట్ ల పట్ల ,గర్భిణీ స్త్రీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న డాక్టర్లు. ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలంటే భయమేస్తోంది అంటున్న ప్రజలు. ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందిని పూర్తిగా ప్రక్షాళన చేయాలంటూన్న ఆలేరు మండల ప్రజలు.

# ప్రజల్లో అవగాహన తెప్పించలేక పోయిన 100రోజుల పారిశుద్ధ్య ప్రణాళిక

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లాలో పారిశుద్ధ్యం గురించి 100 రోజుల ప్రణాళిక ప్రజల్లో ఏమాత్రం అవగాహన తెప్పించలేక పోయారు. ఎక్కడెక్కడ నుంచి చెత్త తెచ్చి రోడ్లపై వేస్తున్నారు. వేసే చెత్తను 9:30 అయిన ఎత్తడం లేదు. అందుగ్గాను కుక్కలు షాపుల ముందు చిందరవందలుగా చేసి అంతా నీచంగా తయారు చేయడం జరుగుతున్నది. దయచేసి 8 గంటల వరకు ఎత్తవలసిందిగా కోరుచున్నాము అంటున్న షాపుల యాజమానులు. వ్యాపారానికి అవరోధం కలిగిస్తుంది అంటున్న వ్యాపారస్తులు. అధికారులు స్పందించి ఉదయం ఎనిమిది లోపల తీసివేయించాలంటున్నారు. పేరుగొప్ప ఊరు దిబ్బగా తయారైంది100రోజుల పారిశుద్ధ్య ప్రణాళిక.



## అఖిలపక్షం ఆధ్వర్యంలో గుండెపుడి గ్రామ రిజర్వేషన్లు ఖరారు


**- మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 27:** మరిపెడ మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక ఎన్నికల వార్డ్ సభ్యుల మహిళా రిజర్వేషన్ ప్రక్రియ అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు మరియు విలేఖరుల సమక్షంలో నిర్వహించిన ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీవో సోమలాల్, ఏపీవో, సీనియర్ అసిస్టెంట్ తదితరులు. **గుండెపూడి వారీగా వార్డుల వివరాలు** 1. వ వార్డులో (బిసి)( పురుషుడు)2. వార్డులో (జనరల్ )(పురుషుడు)3. వా వార్డులో( బిసి)( మహిళ )4. వా వార్డులో( బిసి)( పురుషుడు)5. వ వార్డులో( ఎస్టి )(మహిళ )6. వార్డులో (ఎస్టి)( పురుషుడు)7. హలో వార్డులో (బిసి)( మహిళ )8. వార్డులో ఎస్సీ (మహిళ లేదా పురుషులు) 9. వార్డులో (బిసి )(పురుషుడు )10. వార్డులో (జనరల్) (మహిళ)

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొమ్మాయిగూడెం గ్రామంలో కుంకుమార్చన కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 27:** దేవి నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా కోమ్మాయిగూడెం గ్రామంలో కుంకుమా ర్చన, హెూమం కార్యక్రమంలో మహిళలు రేణుక మమత, సత్యవతి, సురేఖ, మౌనిక, సంతోష, కృష్ణవేణి, మంజుల, మీనా, స్వప్న, వీణ,సునీత,రాణి, శైలజ,రాజేశ్వరి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీల వార్డుల వారిగా రిజర్వేషన్ల ప్రకటన: ఎంపీడీవో రాధిక



**తొలి అక్షర/నర్సింహులపేట సెప్టెంబర్ 27:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లా అధికారుల మేరకు గ్రామ పంచాయతీ లలో వార్డుల వారిగా రిజర్వేషన్ లు ప్రకటించినట్లు ఎంపిడివో రాధిక తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి వార్డు సభ్యుల రిజర్వేషన్ ల వివరాలను వెల్లడించారు.మొత్తం 26 గ్రామ పంచాయతీ లలో 134 వార్డు లకు గాను, 29 వార్డులు ఎస్టీలకు రిజర్వు కాగా,బి సి లకు 42, 43 వార్డులు అన్ రిజర్వుడు అయినట్లు చెప్పారు.తహశీల్దారు రమేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ రూరల్ సీఐగా బి.శ్రీనివాస్

**- సీఐని కలుసుకున్న చౌదరిగుడా ఎస్సై విజయ్**

**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 27:** షాద్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి.శ్రీనివాస్ విధుల్లో చేరారు.ఇందులో భాగంగా శనివారం సీఐ శ్రీనివాస్ ను చౌదరిగుడా మండల సబ్ ఇన్స్పెక్టర్ విజయ్‌లు కలుసుకొని పూల మొక్కను బహుమతిగా ఇచ్చారు.జీడిమెట్ల నుండి బదిలీపై ఇక్కడికి ఆయన వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ మాట్లాడుతూ.. మర్యాదపూర్వకంగా సీఐను కలుసుకున్నట్లు తెలిపారు.



# నేడు28న మానుకోటలో జరిగే లంబాడీల ఆత్మగౌరవ మహా సభకు తరలిరావాలి

**చావో రేవో తేల్చుకునే ఆత్మగౌరవ పోరాటం పిలిస్తే కాదు తెలిస్తే రావాలి**

**బంజారా బిడ్డలను ఎస్టీ నుంచి తొలగించే కుట్ర నిచ మైన చర్య**

**లంబాడీలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరినీ వెంటనే స్పష్టం చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాలునాయక్**

**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 27:** తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాలు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నేను వెళ్లకపోతే నా జాతికి నష్టం లేదు అని అనుకునే ఏ ఒక్కడి వల్ల ఈ జాతికి లాభం లేదు అఖండ భారతావనికి అన్నం పెట్టిన నా జాతి యావత్ ప్రపంచ సంస్కృతి, సాంప్రదాయాలకు మూలం నా జాతి నేడు అగ్రకులాల కుట్రలో అవహేళన అవమానపాలవుతుంటే మనమెట్ల ఉద్యోగులం, రాజకీయ, విద్యార్థి సంఘ నాయకులమవుతాం. అందరం బాధితులమే ఐక్యత పాటించాల్సిన వేళ పార్టీల పేరుతొ అనైక్యత పర్చొద్దు తర్వాతి తరాల ముందు సిగ్గుతో తలదించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దు లంబాడీలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని రగలిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారని వివరించారు.శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదని. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదాని పేర్కొన్నారు. కోయ గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధతలేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్ ను కోయ గోండు రాజకీయ నాయకులు వదిలేశారని జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు.కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమేనని వివరించారు.నెహ్రూ నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కులాల సామాజిక హెూదా ఒకే రకంగా లేదు. కొన్ని బీసీ కులాలు కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీలు గాను మరికొన్ని రాష్ట్రాల్లో ఓసీ లుగా ఉన్నారు అదేవిధంగా గిరిజన తెగలు సైతం అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా లేరు. కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీ లోను మరియు ఎస్సీ, బీసీ లోను వారి ప్రాంత సామాజిక సంస్కృతిక హెూదాను బట్టి కొనసాగుతున్నారు తెలియజేశారు. దేశం మొత్తం స్వాతంత్ర పూర్వం బ్రిటిష్ పాలనలో ఉంటే, తెలంగాణ మాత్రం నిజాం పాలనలో ఉంది. తెలంగాణ లో



ఉన్న లంబాడీలకు వందల సంవత్సరాలు చదువులేదు, ఉపాధి లేదు ముఖ్యంగా అత్యంత వివక్షతకు దోపిడీకి గురై కులసమజానికి దూరంగా నెట్టివేయబడ్డారు. స్వతంత్రం సిద్ధించే నాటికి తెలంగాణ నిజాం పాలనలోనే సంస్థానంగా ఉంది. కనుక రాజ్యాంగం అమల్లోకి వచ్చే నాటికి తెలంగాణలో ఉన్న కోట్లాది మంది ప్రజల యొక్క సామాజి హెూదాపై కేంద్ర ప్రభుత్వం వద్ద గానీ, తెలంగాణ ప్రభుత్వం వద్ద గానీ స్పష్టమైన సమాచారం లేదు. కనుక లంబాడీలు ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో జాప్యజరిగిందన్నారు.రాజ్యాంగ సూత్రాలను అనగా ఆర్టికల్ 342 అనుసరించి మాత్రమే లంబాడీలు ఎస్టీ జాబితాలో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేర్చాయి అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలు వేసి నిర్ధారించిన తర్వాతనే పార్లమెంట్ బిల్లు అమెండ్మెంట్ ద్వారా లంబాడీలకు ఎస్టీ హెూదా దక్కింది. **ఎస్టీ హెూదాను కాపాడుకుందాం** తెలంగాణలో 30 లక్షల వరకు ఉన్న లంబాడి గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకపడున్నారు. అక్షరాస్యతలో 30 శాతానికి మించి లేరు. విద్యా ఉపాధిలో లో 6శాతం లోపే ఉన్నారు, మెజార్టీ తండాలకు నేటికి ప్రాథమిక పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్ వాడి కేంద్రాలు లేని లేవు, మెజార్టీ లంబాడి బిడ్డలకు పక్క గృహాలు లేవు. తండాల్లో అంతర్గత రోడ్లు మురికి కాలలు అసలే లేవు. నేటికిని లంబాడి బిడ్డలు ఇతర వర్గాల చేతిలో మోసాలకు వివక్షతకు దోపిడికి గురవుతూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో లంబాడీలు ఎస్టీ హెూదాను కోల్పోతే భవిష్యత్తు ఆగామ్య గోచరమే అవుతుంది. కనుక లంబాడీల ఎస్టి హెూదాను కచ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి అత్యధికంగా తరలివచ్చి 28న జరిగే శాంతి రాలిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చిత్తుచిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ

**బీసీ మహిళా సేన ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**రంగురంగుల పూలతో బతుకమ్మలు**

**పట్టు వస్త్రాలతో అలరించిన ఆడపడుచులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ వెలిసినమ్మ మా వాడలోనా.. అంటూ పాటలతో అలరించారు.. రంగురంగుల పూలతో అమ్మవారిని అలంకరించారు.. పట్టు వస్త్రాలతో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు చేపట్టారు.షాద్ నగర్ పట్టణంలో బీసీ మహిళా సేన ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో కనిపించిన దృశ్యం ఇది. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబరాలు అంతటా జరుగుతున్న నేపథ్యంలో బీసీ మహిళలు కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి అలరించారు. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలు ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రకరకాల బతుకమ్మ పాటలతో పెద్ద ఎత్తున మహిళలు ఈ వేడుకలలో పాల్గొనగా, యువతులు,చిన్నారులు కూడా వారితో కలిసి సంతోషంగా సంబరాలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు బీసీ మహిళల లో ఎంతో సంబరంగా ఏటా జరుగుతాయని, ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా వారిలో చైతన్యాన్ని ఉత్సాహాన్ని నింపేందుకు ఈ సంబరాలను చేపట్టినట్లు వివరించారు. సంబరాలలో నియోజకవర్గంలో నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బిసి మహిళలు పాల్గొన్నారు. పట్టణ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, ఫరూక్ నగర్ మండల



అధ్యక్షురాలు జక్కుల జలజ, నియోజకవర్గ బిసి సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, ఫరుక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫరూక్ నగర్ మండల మహిళా అధ్యక్షురాలు చెక్కుల జలజ, బీసీ సేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప, మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, పట్టణ బీసీ సేన అధ్యక్షుడు తంగేడుపల్లి శంకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, యువజన అధ్యక్షుడు పాలాది శీను, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గడ్డమీద రమేష్, మీడియా కన్వీనర్ మొగులేటి నరసింహులు, నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సౌజన్య, ప్రచార కార్యదర్శి చెరుకు మమత, పట్టణ కోశాధికారి బాలమణి, ఉపాధ్యక్షురాలు అరుణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుమ్మరి సరస్వతి, కొందరుకు మండల అధ్యక్షురాలు అనిత గౌడ్, జిల్లేడు చౌదరిగుడా మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య, ఎలికట్ట యాదమ్మ, మంజుల, సువర్ణ, సుజాత, లక్ష్మీ, విఠల్, మౌనిక, ఝాన్సీ, శ్రావణి, సువర్ణ, నాగులపల్లి సంధ్య, శబరి సువర్ణ, అశ్విని, గౌరమ్మ ,యాదమ్మ, శారద, పండు, కుమ్మరి పద్మ ,కమ్మరి అనసూయ, కవిత ,ఇంద్ర, నరసమ్మ, పార్వతమ్మ, మాధవి, లలిత, మల్లమ్మ, రాధమ్మ, భూదేవి, అనురాధ సింధూర, పుష్పమ్మా, నిర్మల, శోభ, ఇంద్ర ,పరమేశ్వరి, స్వరూప,అనిత, శ్యామల, కవితా, గాలమ్మ ,తులసి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత**

**బతుకమ్మ అంటేనే మహిళల పండుగ**

**పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు**

**రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది**

**వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి: మంత్రి సీతక్క**




**తొలి అక్షరం/ములుగు సెప్టెంబర్ 27 :** రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూనిఫామ్) పంపిణీ చేశారు. అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు.ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డి ఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో మహిళల తో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ తుల రవి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడం పై హర్షం

**ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**తెలిపిన బీసీ కుల నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని బిసి రిజర్వేషన్ ను,నేడు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాహసోపేతమైన 42% బీసీ రిజర్వేషన్‌ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంపై షాద్ నగర్ నియోజకవర్గం తరఫున బీసీ కుల సంఘాల నాయకులు ప్రభుత్వానికి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,అగ్గనూరి బస్వం, ఇబ్రహీం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కర్ణకర్ ,గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గోద మాధవులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ తాలూక బీసీ సెల్ అధ్యక్షుడు జకారం శేఖర్,బాదేపల్లి సిద్ధార్థ, జాంగారి రవి,విర్లపల్లి నర్సింహులు ఈదులపల్లి నర్సింలు,గంగనమోని సత్తయ్య, అనసూయ, గంద్రాతి సాయి తదితరులు బిసి రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేశారు.

# తొలి అక్షరం

## టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు నేతలను సన్మానించిన మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు

### సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డిని సన్మానించిన రెడ్డి సంఘం నాయకులు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా నాయకులను కేశంపేట మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు సన్మానించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా సలహాదారులు లట్టుపల్లి మోహన్ రెడ్డి అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నుకోబడిన మరో సీనియర్ జర్నలిస్టు కేపీని వారు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఫెడరేషన్ లో నాయకులు తమ వంతు బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేర్చి జిల్లాలోని తద్వారా రాష్ట్రంలోని జర్నలిస్టులకు అండగా నిలబడి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఈ ప్రాంతం నుండి సమాచార సేవలు ప్రజలకు అందిస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ అందరికీ సహకరిస్తున్న మీడియా నేతలు ఫెడరేషన్ లో మంచి గుర్తింపు సాధించడం ఈ ప్రాంతానికి వన్నెతెచ్చిందని వారు పేర్కొన్నారు. మోహన్ రెడ్డిని సన్మానించిన వారిలో రెడ్డి సేవాసమితి నాయకులు గుర్రం రవీందర్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, అరుంధతి, వెంకటరామ్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తోకల దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో కొండా లక్ష్మణ్ గారిది ప్రత్యేక పాత్ర

### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### షాద్ నగర్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని నిఖార్సయిన తెలంగాణ వాదని తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత కూడా అని ఆయన జయంతి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్,కానుగు అనంతయ్య,బీఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి. పద్మశాలి సంఘమ్ అధ్యక్షుడు కోట జనార్ధన్,కార్యదర్శి చేన్న బాలరాజ్,కోశాధికారి బాస రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గు కిషోర్,ప్రచార కార్యదర్శి సంకూరి నరేందర్,దాస కృష్ణయ్య,రామస్వామి,దాస రమేష్, బోనగిరి భాస్కర్,పాలది శివ, దిద్ది గోపాల్, మ్యాన బాలకృష్ణ,సాఖ రాములు,ఏరవ రమేష్,ఏలూరి లింగం, మునిగపాటి నర్సింలు,మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మ్యాన అరుణ,ఏలూరి వసంత,తాడూరి విజయ,యువనాయకులు దినేష్ సాగర్ చెట్ల వెంకటేష్,నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవము

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** షాద్ నగర్ పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములో భాగంగా ఈ రోజు శనివారము దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ ప్రతాప్ రెడ్డి (చింటు), కానుగా అనంతయ్య, అల్లోని పల్లి శ్రీనివాస్ గౌడ్ నాయకులు ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి, బోయిన్పల్లి అశోక్, నరేష్,దినేష్ సాగర్, మల్ రెడ్డి,సుధీర్,లచ్చగారి శ్రీనివాస్ రెడ్డి,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజున శ్రీలలిత త్రిపుర సుందరీగా దర్శనం ఇచ్చిన అమ్మవారు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీగా దర్శనం ఇచ్చారు. ఆలయ దర్మకర్తలు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి,మనోహర్ లాల్ ,ఎద్దు మత్యగిరి,కోల లక్ష్మయ్య పాల్గొన్నారు. అమ్మవారి సేవను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్, సూర్య,మహేశ్,బండారి సాయి కృష్ణ,లోడి ప్రదీప్,ధనరాజ్, పవన్,లోడి సాయి కుమార్, సాయి చరణ్ ,లోడి వినోద్, లోడి మణికంఠ ,ఎల్మనేటి మత్యగిరి, పాశం మణికంఠ,శిగపంజాల వివేక్ ,వివేక్ రాజ్ ,బీసు నరేశ్, బూడిద శివ ,సాయిరాం ,నాతి పవన్ ,కోరె దుర్గా ప్రసాద్ ,ఉగ్గె ప్రమోద్ ,కోరె ప్రసాద్ ,పొన్నగాని నితీన్, కోరె హరీశ్ ,గట్టు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులు అధికారికంగా ఉత్తర్వులతో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు పిలిచి అవమానించిన సంఘటన



**తొలి అక్షరం/మహబూబాబాద్ సెప్టెంబర్ 27:** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో నిర్వహించిన జై పద్మశాలి జై మార్కండేయ స్వాతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘానికి ఎంతో పేరు ప్రాక్యతలు తెచ్చిన స్వాతంత్ర వీరులను తెలంగాణ జాతిపితగా గౌరవిస్తున్నా ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ గారి 110వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ మహబూబాబాద్ జిల్లా సంఘం అధ్యక్షులను పిలిచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పూల మాల వేసి చేతులు దులుపుకుని గౌరవంగా స్టేజి పైకి సంబంధం లేని వ్యక్తులను స్టేజి పై కూర్చో బెట్టి ప్రభుత్వ అధికారులు అధికారికంగా ఉత్తర్వులలో ఉన్నా వారిని సంబంధం లేని వ్యక్తులు అవమాన కారంగా మాటలడంతో మహబూబాబాద్ జిల్లా ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక మారి వెంకటేశ్వర్లు తో పాటు ప్రాంత పద్మశాలి సంఘం సభ్యులు బహుష్కరించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనం లో విలేకరుల సమావేశం నిర్వహించి అధికారుల తీరుపై జిల్లా అధ్యక్షులు అధికారులను,వేముల వెంకన్నను ప్రభుత్వ అధికారులు మున్ముందు జరుగ బోవు కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు చిలుక మారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపయనంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిలుక మారి వెంకటేశ్వర్లు,జనరల్ సెక్రటరీ సామల నర్సయ్య,కోశాధికారి బొమ్మ వెంకటేశ్వర్ల, అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు అనుమాల వెంకటేశ్వర్లు,వేముల యాకాంతం జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు అనుమాల సిద్ధార్థ, గడీల వినోద్ కుమార్, మామిడాల శ్రీనివాస్, బాల్నే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసిలో ఆణిముత్యం మోహన్ రెడ్డి

- పాలసీదారులకు అత్యుత్తమ సేవలు
- ప్రతిపాలసి రికార్డు నిర్వహణ
- మోహన్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం
- సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి ప్రశంస




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** జీవిత బీమా సంస్థలో 25 సంవత్సరాలుగా పాలసీదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఎల్ మోహన్ రెడ్డి ఎల్ఐసి కి దొరికిన ఆణిముత్యమని ఎల్ఐసి హైదరాబాద్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీమతి సంధ్యారాణి అభినందించారు. పాలసీదారులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఇంటికి వచ్చి ఎల్ మోహన్ రెడ్డి ఆయన సతీమణి విజయశ్రీలను ఘనంగా సన్మానించి ట్రోఫీని బహుకరించి అభినందించారు. గత 25 సంవత్సరాల క్రితం చేసిన మొదటి పాలసీ నుంచి నేటి వరకు పూర్తిచేసిన ప్రతి పాలసీదారుడి పూర్తి వివరాలను పొందుపరిచి వారు చెల్లిస్తున్న ప్రీమియం సైతం నమోదు చేస్తున్న రికార్డులను, భద్రంగా పెట్టిన డాటా సీట్లను పరిశీలించిన ఎస్ డి ఎం అవాక్కయ్యారు. పూర్తి వివరాలతో పాలసీదారులకు నిజాయితీ అంకితభావంతో సేవలను అందిస్తున్న ఒదుననే ప్రతి ఏటా లక్ష్యాన్ని చేరుకొని మేము ఇంటికి వచ్చి అభినందించేలా చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ డివిజన్ లో పదిహేను వేల మంది ఏజెంట్లు పనిచేస్తున్నారని వారిలో ప్రతిపాలసిదారుడి రికార్డులను నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలను అందిస్తున్న మోహన్ రెడ్డి మొదటి స్థానంలో నిలిచిన ఆణిముత్యమని అభినందించారు. ప్రతి పనిలోనూ సామాజిక దృక్పథంతో ముందుకు సాగుతున్న మోహన్ రెడ్డి సేవలను జీవిత బీమా రంగంలో ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. హైదరాబాద్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద రావు, ఎల్ఐసి అధికారులు జగన్నాథ్, పని భూషణ్, వై విజయ శేఖర్ పట్టణ ప్రముఖులు పాతూరి వెంకట్రావు, పి సాయిశ్వర్ రెడ్డి, డాక్టర్ టి విజయ్ కుమార్, ఉప్పల వెంకటేశం, ఈశ్వర్ రాజు, ఎం వెంకటరెడ్డి, గోర మల్లేష్ గౌడ్, ఏం. పెంటయ్య, ప్రవీణ్ కుమార్, ఎం శేఖర్ గౌడ్, మధురాపురం గ్రామ ప్రముఖులు జి బాల్ రాజుగౌడ్, ఎం భార్గవ్ కుమార్ రెడ్డి, ఎం పుల్లారెడ్డి, ఎల్. అమర్నాథ్ రెడ్డి, ఎం. రాజు గౌడ్ తదితరులు మోహన్ రెడ్డి దంపతులను సన్మానించి అభినందనలు తెలిపారు.

## జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు: జిల్లా కలెక్టర్ సి నారాయ రెడ్డి



**తొలి అక్షరం/రంగారెడ్డి,సెప్టెంబర్ 27:** శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి. స్థానాల కొరకు ఎస్.టి,ఎస్.సి బి.సి., జనరల్ రిజర్వేషన్లకు సంబంధించి మహిళా రిజర్వేషన్ కొరకు లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లు, బి.సి. డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బి.సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 3 ఎస్. టి., 4 ఎస్. సి., 9 బి. సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం. పి. పి. కొరకు 3 ఎస్. టి., 4 ఎస్. సి., 9 బి. సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడిగుడికో జమ్మి చెట్టు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 27:** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుడి గుడికో జమ్మి చెట్టు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణలో జమ్మి చెట్టు మొక్కను నాటిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మహిళ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ పట్టణానికి చెందిన 28 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 12 లక్షల 7 వేలు విలువ గల చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ గారు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చేన్నయ్య సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, మాధవలు యాదవ్ సోలిపూర్ అనిల్, శంకర్ వెంకటేష్, మణికంఠ, గంగమోని సత్తయ్య,జంగారి రవి సాయి,రవితేజ,తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శక్తికి ప్రతీక అమ్మవారు... అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు

### భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

### పతంజలి యోగ సెంటర్లో అమ్మవారిని దర్శించుకున్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

### ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** పతంజలి యోగా సెంటర్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీమిటీ మొట్టమొదటి సారిగా నెలకొల్పిన అమ్మవారు ఈరోజు శ్రీ కాత్యాయనీ దేవి రూపంలో దర్శనమిస్తుండగా నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలకు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మొట్టమొదటిసారి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీని అభినందిస్తూ, సర్వ మంగళ శక్తి స్వరూపిని అయిన అమ్మవారిని కొలిచి పూజలు చేసి ఆరాధించడం వలన అంతా మంచి జరుగుతుందని, అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ కమిటీకి అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఇకపై ప్రతి సంవత్సరం కూడా ఇలాగే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మరింత అద్భుతంగా నిర్వహించే శక్తిని ఉత్సవ కమిటీకి అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షించారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు భాజపా నాయకుడు అప్పోజు విజయభాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి మరి కాలనీవాసులు, దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలిన త్రిబుల్ ఆర్ బాధితులు




## • రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం సిపిఎం జిల్లా నాయకులు ఎన్ రాజు

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 27:** త్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కు షాద్నగర్ నియోజకవర్గం కేంద్రం నుంచి కేశంపేట్ మండలం గ్రామస్తులు 9 రేకుల నిడద వెళ్లి ఫరూక్నగర్ మండలంలోని భీమారం అయ్యవారిపల్లి ఉప్పరిగడ్డ తండా కొందుర్గు మండలంలోని తంగేళ్లపల్లి చెరుకుపల్లి తుమ్మలపల్లి త్రిబుల్ ఆర్ బాధిత రైతు కుటుంబాలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ధర్నాకు తరలి వెళ్లినట్లు సిపిఎం షాద్నగర్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ తెలిపారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రాజు కలెక్టరేట్ ధర్నాలో మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో నిరసన వ్యక్తం చేయాలని ముఖ్యంగా ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు ఇట్టి పేద రైతులు అట్టి భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇట్టే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా ఇంకోచోట ఇంకోరకంగా ప్రకటిస్తూ ఇది కేవలం ఎక్కడ ప్రకటించిన అట్టి భూముల రైతులు పేద రైతులు ఉన్నారు ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన గురవుతున్నారు. దీని వలన పేద రైతులు మా భూములు పోవడం వల్ల మేము జీవించేది ఎట్లా బ్రతికేది ఎట్లా అని మనం



ఏదైనా గురవి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూములు జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో 90% రైతులకు చిన్న సన్నకారు రైతులు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో తమ భూములను కోల్పోతున్నారన్నారు కాబట్టి పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో రైతులను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని రైతుల పక్షాన పోరాడి సాధించేవరకు ఈ పోరాటాన్ని వదిలేస్తే లేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్ రాజు కురుమయ్య వెంకటయ్య రైతులు లక్ష్మయ్య నగేష్ శ్రీనివాస్ చంద్రకాంత్ రమేష్ రాంసింగ్ రాజు రాంజీ నాయక్ రవి నాయక్ అమృనాయక్ మంగ్య నాయక్ పాండు నాయక్ బద్రి నాయక్ పూజారి సత్య సుదర్శన్ రెడ్డి యాదయ్య భీమయ్య మల్లయ్య సత్తయ్య మంజుల యాదమ్మ. విజయ అనంతమ్మ మణెమ్మ లక్ష్మమ్మ కుమార్ వెంకటయ్య హరీష్ శివరాములు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

## • కార్పొరేటర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్27:** నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు,బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ..ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు అని అన్నారు.క్విట్ ఇండియా పోరాటం,గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు అని అన్నారు. నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రివర్యులు వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,రామాంజనేయులు,అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

## - అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 27:** స్వాతంత్ర సమరయోధుడిగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. బాపూజీ అందించిన సేవలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమా ల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత, వరంగల్ నగరంలోని కొత్తవాడ జంక్షన్ వద్ద ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఈగ మల్లేశం పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం హన్మకొండ ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్ ఎదురుగా పద్మశాలి పరపతి సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపూజీ




చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈగ మల్లేశం మాట్లాడుతూ.. 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న నిబద్ధత కలిగిన రాజకీయవేత్తగా చరిత్రలో నిలిచిపోయారని గుర్తుచేశారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఆయన ఎనలేని సేవలు అందించారని, నిఖార్సైన తెలంగాణ వాదిగా తొలి, మలి దశ ఉద్యమాలలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. భావి తరాలకు బాపూజీ జీవిత చరిత్ర తెలిసే విధంగా ఆయన జీవితాన్ని పాఠ్యాంశాలలో పొందుపరచాలని ఈగ మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి ఈ సందర్భంగా చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను



ప్రస్తావిస్తూ ఈగ మల్లేశం పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు.భారతదేశంలో టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కళాశాల కేవలం గుజరాత్‌లో మాత్రమే ఉంది. దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేదు. కాబట్టి, వరంగల్‌లో ఏర్పాటు చేసిన టెక్స్టైల్ పార్కులో పద్మశాలి, చేనేత కార్మికుల పిల్లల భవిష్యత్తు కోసం ఒక టెక్స్టైల్, డిజైన్ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పాలి. అదేవిధంగా, నూలు, ముడిసరుకులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీని పూర్తిగా ఎత్తివేసి కార్మికులను ఆదుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు రవీందర్, గుండేటి నరేందర్, కుసుమ సతీష్, గోరంట్ల రాజు, బేతి అశోక్, బైరి శ్యామ్, తుమ్మ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, సాయి చాంద్, వంగరి సూర్యనారాయణ, వైద్యం రాజగోపాల్, చెంద మల్లయ్య, దేవులపల్లి సదానందం, తుమ్మ శ్రీనివాస్, గుర్రం కోటేశ్వరరావు, దాసి చందర్, వంగరి సదానందంలతో పాటు హన్మకొండ, వరంగల్ పట్టణాలకు చెందిన పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల గొంతుక డాక్టర్ తనుగుల జితేందర్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు

## - నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడే యువ నాయకుడు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్27:** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టివైజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు,నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడే యువ నాయకులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.మీ నాయకత్వంలో యువ జర్నలిస్టుల హక్కుల సాధనకై, వారి వృత్తిపరమైన అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయం. పాత్రికేయ రంగంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి, క్షేత్రస్థాయిలో వారి సమస్యల పరిష్కారానికి మీరు అహర్నిశలు శ్రమిస్తున్నారు. జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారిలో ఐక్యమత్యాన్ని పెంపొందించడంలో మీ పాత్ర అమోఘం.మీ మార్గదర్శకత్వంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టివైజేఎఫ్) ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలను చేపడుతూ యువ జర్నలిస్టులకు ఒక బలమైన అండగా నిలుస్తోంది. మీరు కేవలం ఒక సంఘం అధ్యక్షుడిగానే కాకుండా, తోటి జర్నలిస్టులకు ఒక ఆప్తుడిగా స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తూ వారి గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా మీరు చేస్తున్న ఈ నిస్వార్థ సేవ ప్రశంసనీయం. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. భవిష్యత్తులో మీరు చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ విజయం సాధించి, జర్నలిజం రంగానికి, జర్నలిస్టుల జీవితాలకు మరింత వెలుగును అందించాలని ఆకాంక్షిస్తున్నాము. మరొక్కసారి మా తొలి అక్షరం దినపత్రిక,పాఠకుల తరపున జన్మదిన శుభాకాంక్షలు.

-డాక్టర్. పస్తం సైదులు (తొలి అక్షరం ఎడిటర్)

# డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులతో ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం.

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ ) సెప్టెంబర్ 27 :** డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేవరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం 9వ రోజు డబల్ బెడ్ రూమ్ ల సాధన కోసం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్రూంలో లబ్ధిదారులతో మహాధర్న జరిగింది. అనంతరం కార్యాలయం ఏవో కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం వారు స్పందించి మీరు ఇచ్చిన డిమాండ్లను కలెక్టర్ కు పంపిస్తామని పరిష్కారం అయ్యేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ ధర్నా అనంతరం జరిగిన సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం పంచకుండా





పేదలను మోసం చేసిందని ఐదు లక్షల డబుల్ బెడ్ రూములు కడితే రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే పేదలకు పంచారని వారు అన్నారు. ఈ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాల అయినప్పటికీ కూడా పాత ప్రభుత్వ పద్ధతుల్లోనే పోతా ఉంది తప్ప, కొత్తగా ఈ ప్రభుత్వంలో పేదలకు వచ్చింది ఏమీ లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులకు భూ పోరాటాలు , నిర్బంధాలు కొత్తేమి కాదని, రాష్ట్రంలో చాలా జిల్లా కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను పోరాటం చేసి పేదలకు సాధించి పంచిన ఘనత సిపిఎం పార్టీదని వారు ఈసందర్భంగా గుర్తుకు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం పేదలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు అన్నారు. తొర్రూర్ లో 20084 ఇండ్లు కట్టి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వానికి అధికారులకు పంచాలని సోది లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. తొర్రూర్ల పేదలు చేసే పోరా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేదలకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి డబల్ బెడ్ రూములు పంచకుండా పాత పద్ధతులను పోతే గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని పేదల ఆగ్ర ఆవేశాలకు లోన్ కావాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా వివరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ లోని పంచాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సోమిరెడ్డి, దర్గయ్య, సాంబయ్య, యాకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సోమయ్య, జితేందర్, ఉమా గాని యాకయ్య , అమీర్, బొల్లం మమత, ధర్మయ్య,శోభ, షమీనా, వరలక్ష్మి, అరుణ, రేణుక, అమీనా భవాని గడల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఘనంగా జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 27:** శ్రీ మార్కండేయ చేనేత యువజన సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు కందకట్ల సోమశేఖర్, వనం మోహన్, కూరపాటి జగన్ లు పూలమాలలు సమర్పించారు. అధ్యక్షులు ఆడెపు స్వామి, ప్రధాన కార్యదర్శి పారిపల్లి శ్రావణ్ కుమార్, కోశాధికారి దుస్సా శ్రీనినివాస్ మాట్లాడుతూ.బాపూజీ సేవలు చిరస్మనీయం అని,ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం మంత్రి పదవి ని కూడా తృణపాయంగా వదిలేసిన మహోన్నేతమైన వ్యక్తి అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా ముందుకు తీసుకెల్లాలని వారు కోరారు.కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు కస్తూరి పూలెందర్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టపన కమిటి కన్వీనర్ గడ్డం ఈశ్వర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు,కూరపాటి సోమయ్య, నర్సయ్య,ఎనగందుల సంతోష్, ఉమేష్, హరిప్రసాద్,ఎన్నం వెంకట్,విక్రమ్, పూర్ణ,ప్రసాద్,యాకన్న,సోమన్న పాల్గొన్నారు.